

రేపటి నుంచి ప్రజావాణి యథాతథం

ఆసిఫాబాద్, జూన్ 8: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపేసిన ప్రజావాణి కార్యక్రమం ఈనెల10నుంచి యథావిధిగా నిర్వహిస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. లోకసభ ఎన్నికల్లో జిల్లా అధికారులు, సిబ్బంది విధుల్లో నిమగ్నమై ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిలిపి వేశామన్నారు. ఈనెల 10నుంచి ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈవిషయాన్ని గమనించి వివిధ సమస్యల పరిష్కారం కొరకు అర్జీదారులు తమదరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు.

అంకుసాపూర్‌లో ఉద్రిక్తత

- అటవీశాఖభూములకు హద్దులు పెట్టేందుకు వెళ్లిన అధికారులు
- అడ్డుకున్నగ్రామస్థులు
- పోడు భూములకు పట్టాలిచ్చారని రైతుల వాదన



అటవీ అధికారులను అడ్డుకుంటున్న గ్రామస్థులు

కాగజ్‌నగర్, జూన్ 8: కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్ గ్రామంలో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అంకుసాపూర్‌లో ఉన్న 190ఎకరాల అటవీశాఖ భూములకు హద్దులను ఏర్పాటు చేసేందుకు డిప్యూటీ ఎఫ్ఆర్‌వో శశిధర్‌బాబు, ఎఫ్‌బీవో బానయ్య, సిబ్బంది వెళ్లారు. ఈ సందర్భంగా పోడు రైతులు వారిని అడ్డుకున్నారు. ఈ భూముల్లో తమ పోడు భూములున్నాయని, ఎట్టిపరిస్థితుల్లో తమ భూముల్లోకి రానివ్వమని తెగేసి చెప్పారు. ఇక్కడి పరిస్థితిని తెలుసుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ అంకుసాపూర్‌కు చేరుకున్నారు. పరిస్థితిపై ఆరాతీసి రైతులతో మాట్లాడారు. పోడురైతులకు బీజేపీ అండగా ఉంటుందని, రైతులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండుచేశారు. అధికారులు జాయింట్‌సర్వే చేయాలని డిమాండ్ చేశారు. పరిస్థితి విషమించటంతో అటవీశాఖ అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటన స్థలానికి ఎఫ్ఆర్‌వో రమాదేవి, కాగజ్‌నగర్ రూరల్ సీఐ అల్లం రాంబాబు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అటవీశాఖ అధికారులు తమ భూముల్లో హద్దులు పెడితే ఊరుకునేది లేదని, తాము తాతల నాటి నుంచి పోడు చేసుకుంటున్నామని అన్నారు. తమకు పట్టాపాస్ పుస్తకాలు కూడా వచ్చాయని చూపించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ అల్లం రాంబాబు, ఎఫ్ఆర్‌వో రమాదేవి మాట్లాడుతూ అటవీ శాఖ పరిధిలో ఎంతభూమి ఉందో నిబంధనల మేరకు హద్దులు పెడుతున్నట్లు తెలిపారు. మీ పాస్‌బుక్‌లు రెవిన్యూశాఖ అధికారులకు చూపించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. దీంతో ఉద్రిక్తత తగ్గింది. తమకు రెవెన్యూ అధికారుల నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాతనే హద్దులు చేసుకోవాలని పోడురైతులు అధికారులకు సూచించారు. అనంతరం అధికారులు, పోడు రైతులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.


చెట్టును తొలగించిన పంచాయతీ సిబ్బంది

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

పెంచికలపేట, జూన్ 8: ఇటీవల కురిసిన వర్షాలకు ఎల్లూరు- ఆగర్‌గూడ గ్రామాల మధ్య రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును పంచాయతీ సిబ్బంది తొలగించారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' జిల్లా ఎడిషనల్‌లో ప్రచురితమైన 'అయిదు రోజులుగా రోడ్డుపైనే చెట్టు' అనే కథనానికి అధికారులు స్పందించి చెట్టును తొలగించారు.

వర్షాకాలం ప్రారంభమైందో లేదో తరచూ విద్యుత్ కోతలు.. దీంతో మండల ప్రజలకు తప్పని ఇబ్బందులు. 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలని లేదంటే విద్యుత్ అధికారులపై చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరేవిధంగా ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుండటంతో వినియోగదారులు తీవ్రఅవస్థలు పడుతున్నారు.

\- బెజ్జూరు



బెజ్జూరులోని విద్యుత్ సబ్‌స్టేషన్

వర్షం వస్తే.. అంతే!

- తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం
- చిన్నపాటి వర్షం వచ్చినా గంటల తరబడి విద్యుత్ కోత
- పట్టించుకోని అధికారులు
- ప్రజలకు తప్పని ఇబ్బందులు

సిర్పూర్ నియోజకవర్గంలో ఐదేళ్లుగా విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. విద్యుత్ సరఫరా కోసం గతంలో పలుమార్లు మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. ప్రస్తుతం అడపాదడపా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలోని సిర్పూర్(టి), కౌటాల, బెజ్జూరు, చింతలమానేపల్లి మండలాలకు ఈస్‌గాం 132/33 విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అవుతోంది. అక్కడి నుంచి ఆయా మండలాల్లోని గ్రామాలకు సుమారు 170కిలోమీటర్ల దూరంలో విద్యుత్ సరఫరా అవుతోంది. అది అటవీ ప్రాంతాల నుంచి సరఫరా అవుతుండటంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోంది.

ఆయా మండలాల పరిధిలో ఏ చిన్నపాటి సమస్య తలెత్తినా నాలుగు మండలాలకు విద్యుత్ సౌకర్యం పూర్తిగా నిలిచి పోతోంది. ఇటీవల రాత్రి, పగలు తేడా లేకుండా నిత్యం గంటల తరబడి విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతోంది. ఇక బెజ్జూరు మండలంలో ప్రతి నిత్యం విద్యుత్ అంతరాయం కారణంగా మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అంతరాయం కారణంగా వినియోగదారులు ఏమైందోనని ఫోన్‌లు చేస్తే విద్యుత్ సిబ్బంది నుంచి ఎలాంటి సమాధానం రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా నిత్యం కాలంతో సంబంధం లేకుండా గంటల తరబడి విద్యుత్ కోతల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో దోమల వ్యాప్తి పెరగడంతో రాత్రిల్లు నిద్ర లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నాళ్లు ఈ కష్టాలంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయా మండలాలకు ఈస్‌గాం 132/33విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి సిర్పూర్(టి) మీదుగా కౌటాల, చింతలమానేపల్లి మండలాల మీదుగా బెజ్జూరుకు విద్యుత్ సరఫరా అవుతోంది. సిర్పూర్(టి) అటవీ ప్రాంతం కావడంతో ఏ చిన్నపాటి గాలివీచినా దిగువన ఉన్న మండలా లకు విద్యుత్ సరఫరా ఆగిపోతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని కౌటాల మండల కేంద్రంలో రెండేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 132/33 విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేశారు. ఇందులో బాగంగా ఈస్ గాం 132/33సబ్‌స్టేన్ నుంచి కౌటాల వరకు విద్యుత్ పనులు చేపడుతున్నారు. సబ్‌స్టేషన్ పనుల నిర్మాణం కోసం ఆయాగ్రామాల మధ్య 160 టవర్ల ఏర్పాటు కోసం ప్రతిపాదించగా ఇప్పటికే 100టవర్ల నిర్మాణం పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కాగా కౌటాల మండల కేంద్రంలో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. వచ్చే అక్టోబరు నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఆయా మండలాలకు విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉంటుంది. వచ్చే వర్షాకాలం నాటికి విద్యుత్ సమస్య పూర్తిగా తొలగిపోయే అవకాశం ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు.

అవస్థలు పడుతున్న జనం..

వర్షాకాలం కావడంతో గ్రామాల్లో ప్రజలు ఉక్కపోత, దోమలవ్యాప్తితో అవస్థలు పడుతున్నారు. జూన్‌మాసం కావడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. విద్యార్థులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉన్నందున జిరాక్స్ సెంటర్లు, ఫొటోస్టూడియో యజమానులు విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురుస్తున్నందున విద్యుత్‌కోతలు పెరగడంతో ప్రజలు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు.

అడ్డంకిగా మారిన అనుమతులు..

ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు నాలుగేళ్ల క్రితం పెంచికలపేట సబ్‌స్టేషన్ నుంచి బెజ్జూరుకు విద్యుత్ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేయగా అటవీ అనుమతులు లేక పనులు ముందుకు సాగడం లేదు. పెంచికలపేట నుంచి బెజ్జూరుకు విద్యుత్ సరఫరా చేసేందుకు రోడ్డు వెంట విద్యుత్ స్తంభాలు వేయగా అటవీ అధికారులు అనుమతులు లేవంటూ పనులను అడ్డుకున్నారు. దీంతో మళ్లీ సమస్య మొదటికొచ్చింది. ఈ మార్గంలో విద్యుత్ లైన్ వేసినా పూర్తిస్థాయిలో పనులు కాలేదు. పెంచికలపేట మీదుగా లైన్ వేసినా బెజ్జూరుకు విద్యుత్‌సమస్య తలెత్తదని మండల ప్రజలు తెలుపుతున్నారు. ఈ మార్గంలో విద్యుత్‌సౌకర్యం కలిగితే విద్యుత్ సరఫరాలో ఏచిన్న అంతరాయం ఏర్పడ్డా రెండు మార్గాల నుంచి విద్యుత్‌సరఫరా అయ్యే అవకాశం ఉంటుంది. పాలకులు ఆ దిశగా దృష్టి సారిస్తే విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలగకుండా ఉంటుందని మండల వాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న మండల ప్రజల కష్టాలు తీర్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇబ్బందులు తీర్చాలి..: తాజోద్దీన్, బెజ్జూరు



మండలంలో విద్యుత్ కోతల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. విద్యుత్ ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గంటలతరబడి విత్యుత్‌కు అంతరాయం ఏర్పడుతున్నందున ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యుత్ సమస్య లేకుండా చూడాలి.

అనుమతులు ఇప్పించాలి.. పాలాజి సంతోష్, బెజ్జూరు



పెంచికలపేట మీదుగా బెజ్జూరు విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అటవీఅధికారుల అనుమతి ఇవ్వాలి. అటవీ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు వేయకుండా అధికారులు అడ్డుపడుతున్నారు. దీంతో కరెంటు సమస్య తలెత్తినప్పుడల్లా తాము ఇబ్బందులకు గురవుతున్నాం. తక్షణం అధికారులు స్పందించి పెంచికలపేట నుంచి బెజ్జూరు విద్యుత్ సరఫరాను అనుసంధానం చేసినట్లయితే అవస్థలు తీరుతాయి.

లోక్ అదాలత్‌లో 1045 కేసుల పరిష్కారం



లోక్‌అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్

ఆసిఫాబాద్, జూన్ 8: ఆసిఫాబాద్ కోర్టు పరిధిలోని మూడు బెంచీలు, సిర్పూర్(టి) కోర్టు పరిధిలో ఒక బెంచీ మొత్తం నాలుగు బెంచీలలో జిల్లాలో 1045సివిల్, క్రిమినల్, సైబర్‌క్రైమ్, మోటారు వెహికల్‌యాక్టు, ఎక్సైజ్,డ్రంక్అండ్‌డ్రైవ్ తదితర కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ మాట్లాడుతూ లోక్‌అదాలత్‌ల ద్వారానే సత్వరన్యాయం లభిస్తుందని అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టుఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో పాల్గొని కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. లోక్‌అదాలత్‌లో కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. జైనూరు మండలానికి చెందిన విడిపోయిన భార్యభర్తలు ఇద్దరికి కౌన్సిలింగ్ నిర్వహించి లోక్‌అదాలత్‌లో రాజీకుదుర్చి దంపతులిద్దరిని కలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి యువరాజ్, జూనియర్‌సివిల్‌జడ్జి అనంతలక్ష్మి, న్యాయవాదులు సతీష్‌బాబు, సురేష్, జగన్మోహన్ రావు, ముక్త సురేష్, కోర్టుసిబ్బంది పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాచమార్గం

సిర్పూర్(టి): రాజీమార్గమే రాచమార్గమని సిర్పూర్(టి) న్యాయమూర్తి అజయ్ అన్నారు. శనివారం సిర్పూర్(టి) కోర్టు ఆవరణలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలోక్‌అదాలత్ రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకుంటే ఆయాకక్షిదారులకు ఎంతోసులువుగా ఉంటుందన్నారు. ఒక్కసారి లోక్‌అదాలత్ పరిష్కరించినకేసు తిరిగి అప్పీల్‌కు పోయేఅవకాశం ఉండదన్నారు. అనంతరం లోక్‌అదాలత్‌లో 447 కేసులతోపాటు 14బ్యాంకులకు చెందిన రుణాలకేసులు పరిష్కరించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యులు గణపతి, న్యాయ మూర్తి కళ్యాణ్, సిబ్బంది, డివిజన్‌లోని అన్ని పోలీసు స్టేషన్లకు చెందిన కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

షీటీంపై మహిళలకు అవగాహన

రెబ్బెన, జూన్ 8: మండలంలోని కొండపల్లిలో శనివారం షీటీం ఇన్‌చార్జీ సునీత మహిళలకు షీటీంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను ఎవరైనా హింసిస్తే షీటీంను సంప్రదించాలన్నారు. ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైం తదితర వాటి కోసం నేరుగా 100డయల్ చేయవచ్చన్నారు. లేదా 8712670564ను సంప్రదించాలన్నారు.



సమావేశంలో పాల్గొన్న గ్రామస్థులు

గ్రూప్-1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లాలో 13 కేంద్రాల ఏర్పాటు
- హాజరు కానున్న 2783 మంది అభ్యర్థులు

ఆసిఫాబాద్ రూరల్, జూన్ 8: జిల్లాలో ఆదివారం జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లాలోని కాగజ్‌నగర్‌లో7, ఆసిఫాబాద్‌లో6 కేంద్రాలను మొత్తం 13కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో 1271మంది, కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో 1512 అభ్యర్థులు మొత్తం జిల్లావ్యాప్తంగా 2783 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్‌సరఫరా, వేసవిదృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు, ప్రథమచికిత్స కిట్లు, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్లు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఉదయం 9నుంచి 10గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తామని అన్నారు. 10గంటల తరువాత పరీక్షా కేంద్రంలోకి అను మతి ఉండదని తెలిపారు.

గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఆసిఫాబాద్: జిల్లాలో ఆదివారం జరిగే గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్ష కేంద్రాలను శనివారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపుకలెక్టర్ దీపక్ తీవారి, ఏఎస్పీ ప్రభాకర్ రావ్‌తో కలిసి పరిశీలించారు. పట్టణంలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాల, సెయింట్ మేరిస్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.



పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్,అదనపు కలెక్టర్, ఏఎస్పీ

తనిఖీల పేరుతో దాడులు మానుకోవాలి

- ఆర్ఎంపీ, పీఎంపీ మండలాధ్యక్షుడు ఇబ్రహీం

బెజ్జూరు, జూన్ 8: తనిఖీల పేరుతో ఆర్ఎంపీ, పీఎంపీలపై నిర్వహిస్తున్న దాడులను మానుకోవాలని బెజ్జూరు ఆర్ఎంపీ, పీఎంపీ మండలాధ్యక్షుడు ఇబ్రహీం అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఆర్ఎంపీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీలపై ఉన్నతాధికారులు తనిఖీలపేరిట ఇబ్బందులకు పాల్పడుతున్నారని అన్నారు. దీంతో నేటి నుంచి 16వ తేదీ వరకు ఆర్ఎంపీ వైద్యులమంతా స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొంటామని పిలుపునిచ్చారు. తక్షణమే ఉన్నతాధికారులు తనిఖీల పేరిట దాడులు ఆపాలని లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఆదివారం నుంచి మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ సంఘం నాయకులు సురేందర్, గంగారాం, భాస్కర్, బాబాజీ, గౌతంసర్కార్, సత్యనారాయణ, శివవిశ్వాస్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

That the public in general hereby informed that I had been duly instructed by my client namely, Sri. Gopal Agarwal, S/o. Krishna Chand Agarwal, Aged 51 Years, Occ: Business, R/o. Rebbena, K.B. Asifabad Dist. to issue this public notice which as follows:-

That my client states that one Devineni Jayaram Prasad, S/o. Late: Narayana Rao, R/o. Rebbena, K.B. Asifabad Dist. had entered into Partnership Deed with my client stating that he is the owner and possessor of the land in Sy.No. 204/es/1, measuring Ac.1-21 Guntas, situated at Rebbena Village of Rebbena Mandal, Kumuram Bheem Asifabad District, that the said partnership deed is for developing the above said land into venture by investing the amount. That my client had invested the amount for development the above said land. The said partnership deed is to run the firm on the name & style of "M/S SRI BALAJI ASIFABAD DEVELOPMENT PROJECTS".

That my client reliable learnt that the above said person is trying to sell away the above mentioned land i.e. subject matter of the partnership deed without the knowledge and consent of my client.

I therefore inform to General Public not to enter into any sale transaction in concern to the land in Sy.No. 204/es/1, measuring Ac.1-21 Guntas, situated at Rebbena Village of Rebbena Mandal, Kumuram Bheem Asifabad District, that on failure if any person who enter into sale transaction in concern to the above said land will be held responsible for the further consequences thereof.

Hence this notice.

Sd/- RAPARTHI RAVINDER & SMT. GAYATRI MADHURIMA
Advocates, Asifabad.



కాసిపేట గనిపై సౌకర్యాలు కల్పించాలి

కాసిపేట, జూన్ 8: కాసిపేట 2వగనిలో కార్మికులకు కనీససౌకర్యాలు కల్పించాలని ఐఎన్‌టీయూసీ కేంద్రకమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య అన్నారు. శనివారం బాయిబాటలో భాగంగా కాసిపేట2వ గనిని సందర్శించి కార్మికులసమస్యలను అడిగితెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గనిలోషెడ్డు లేక లక్షల రూపాయల విలువైన వస్తువులు ఎండకు ఎండి వానకు తడిసి తుప్పు పట్టి పనికిరాకుండా పోతున్నాయన్నారు. వెల్డర్, టబ్ సెక్షన్ పనులు షెడ్డులేక ఎండలోనే చేస్తూ అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులకు ఎన్నిసార్లుచెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. గనిపై టాయిలెట్లు లేక కార్మికులు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోందన్నారు. వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో దేవి భూమయ్య, చంద్రశేఖర్, తిరుపతి, పరమేశ్వర్,కుమార్, రవికుమార్,సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

రేపటి నుంచి దరఖాస్తు చేసుకోవాలి

శ్రీరాంపూర్, జూన్ 8: సింగరేణిలో వివిధ ఉద్యోగాలకు ఈనెల 10నుంచి సింగరేణి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జీఎం(పర్సనల్, వెల్ఫేర్, ఆర్‌సి) బీఆర్ దీక్షితులు ఒక ప్రకటనలో తెలిపారు. తేది: 15-03-2024న వెలువడిన నోటిఫికేషన్ నం. 02/2024 ద్వారా మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఈఅండ్ఎం), మేనేజ్‌మెంట్ ట్రైనీ(సిస్టమ్స్), జెఎంఈటి, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ(ఎలక్ట్రికల్), అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ(మెకానికల్), ఫిట్టర్ ట్రైనీ, ఎలక్ట్రికల్ ట్రైనీ ఉద్యోగాలలో ఖాళీలు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఉద్యోగాల భర్తీ చేపట్టలేకపోయామన్నారు. ప్రస్తుతం సాంకేతిక సమస్య పరిష్కారం అయినందున ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల నుంచి ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6.00 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు.

35 శాతం లాభాల వాటా ప్రకటించాలి

మందమర్రిటౌన్, జూన్ 8: ఆర్థిక సంవత్సరం (2023-24)కి సంబంధించిన లాభాల వాటాను 35 శాతం ప్రకటించాలని కోరుతూ సింగరేణి సీఎండీ బలరాంకు ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీసవేతనాల మండలిచైర్మన్ బి జనక్‌ప్రసాద్ వినతిపత్రంఅందించారు. శనివారం హైదరాబాద్‌లోని సీఎండీ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకోడ్ ముగిసి నందున లాభాల వాటా ప్రకటించాలని కోరారు. గతంలో లాభాలవాటా 32శాతం ప్రకటించారని, ఈసారి 35శాతం ఇవ్వాలని కోరారు. 2023ఆర్థిక సంవత్సరంలో 67.13మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధిస్తే రూ.33 వేల కోట్ల బిజినెస్ జరిగిందని, రూ.222కోట్ల లాభాలు వచ్చాయని తెలిపారు. దీనిలో 32శాతం రూ. 711.18 కోట్లు చెల్లించారన్నారు. ఈసారి 70.12మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారని, రూ.37వేల కోట్ల బిజినెస్ జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఉందని ఇందుకు ఉందన్నారు. వెంటనే లాభాలవాటా ప్రకటించాలని కోరారు. ఈ విషయంపై సీఎండీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



సీఎండీకి వినతిపత్రం ఇస్తున్న జనక్ ప్రసాద్

లాభాల వాటాను ప్రకటించాలి: - ఏఐటీయూసీ

లాభాల వాటాను 2023-24 సంవత్సరానికి ప్రకటించాలని ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ అన్నారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ జూన్‌లో పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా వాటా చెల్లిస్తే పిల్లల ఫీజులతోపాటు ఆర్థిక అవసరాలకు ఉపయోగపతాయన్నారు.

ఐటీ ఫైలింగ్‌ను యాజమాన్యమే చేయాలి

శ్రీరాంపూర్, జూన్ 8: ఆర్థికసంవత్సరం (2023-24)కి సంబంధించిన ఆదాయపు పన్ను ఫైలింగ్‌ను అన్నిగనులు విభాగాలపై సింగరేణి యాజమాన్యమే నిర్వహించాలని టీబీజీకేఎస్ ఏరియా ఇన్‌చార్జి పెట్టెం లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను వెంటనేప్రకటించి 35శాతంవాటాను ఇవ్వాలన్నారు. 2023-24ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సీఎంపీఎఫ్ స్లిప్పులను వెంటనే ఉద్యోగులకు పంపిణీ చేయాలన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, సీఎంపీఎఫ్ రుణంకోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలని కోరారు.

పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, జూన్ 8: సింగరేణి ఉద్యోగులు, మాజీఉద్యోగుల పిల్లలకు పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఒకప్రకటనలో తెలిపారు. సివిల్-30, కంప్యూటర్-30, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్-30, మెకానికల్-30, మైనింగ్-30 విభాగాల్లో మొత్తం 150 సీట్లు ఉన్నాయన్నారు. పాలిసెట్-2024లో అర్హత పొందిన విద్యార్థులు ఈనెల 28వ తేదీలోగా సింగరేణి పాలిటెక్నిక్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తును ప్రింట్‌తీసి ఫొటో అంటించి, గని మేనేజర్/హెడ్ఆఫ్ ది ఓవర్‌మెన్ ద్వారా అటెస్టేషన్ చేయించి, వచ్చేనెల2న నిర్వహించే కౌన్సెలింగ్‌కు మూడుసెట్ల సర్టిఫికెట్ల జిరాక్స్‌లు, ఒరిజనల్ సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాలని కోరారు.

ఆర్కేపీ సీఎస్పీలో ప్రత్యేక రక్షణ డ్రైవ్

రామకృష్ణాపూర్, జూన్ 8: జీఎం సేఫ్టీ గురువయ్య ఆదేశాల మేరకు శనివారం ఆర్కేపీ సీఎస్పీలో ప్రత్యేక రక్షణడ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా రక్షణాధికారి రవిందర్, ఇంజనీర్ నాగరాజు మాట్లాడుతూ ఆటిట్యూడ్, బిహేవియర్, కల్చర్, డిసిప్లేన్ (ఏబీసీడీ)లను సక్రమంగా పాటిస్తే రక్షణలో జీరో హార్మ్ సాధించవచ్చని తెలిపారు. అనంతరం క్విజ్‌పోటీల్లో గెలుపొందిన కార్మికులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఎస్పీ ఇన్‌చార్జి చంద్రమౌళి, ఈఈ అనుదీప్, పీఏ నరేంద్ర, శ్రీకాంత్, సూపర్వైజర్లు కె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు గా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.
పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్దంగా ఉంటారు
మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

దొంగ అరెస్టు

హాజీపూర్, జూన్ 8: హాజీపూర్, లక్షెట్టిపేట, జగిత్యాల జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను అరెస్టు చేసినట్లు డీసీపీ అశోక్‌కుమార్ తెలిపారు. శనివారం డీసీపీ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. గుడిపేటలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వెళ్లే దారిలో ఖమ్మం జిల్లా మధిర మండలానికి చెందిన ఖంభంపాటి యెసోబు అనుమానాస్పదంగా అగుపించాడు. అతడిని విచారించగా ఆరు నెలలుగా దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఒప్పుకున్నాడన్నారు. దొంగతనం చేసిన బంగారం, వెండి ఆభరణాలను ఆదిలాబాద్‌లోని రాహుల్ అనే వ్యక్తికి విక్రయిస్తున్నాడన్నారు. రెండున్నర తులాల బంగారం, 15 తులాల వెండి పట్టీలు, రూ.2,44,660 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, హాజీపూర్ ఎస్ఐ సురేష్‌లు పాల్గొన్నారు.

ఉపకార వేతనానికి విద్యార్థి ఎంపిక

దండేపల్లి,జూన్ 8: ద్వారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆవుల శశివీణ 9వ తరగతికి విద్యార్థిని ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. శ్రీరాములపల్లె చెందిన శశివీణ ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు ఎంపిక కావడంతో నాలుగేళ్ళపాటు రూ.12వేల చొప్పున వస్తాయని ప్రధానోపాధ్యాయుడు చిన్న నర్సయ్య పేర్కొన్నారు. శశివీణను శనివారం పలువురు అభినందించారు.

పుస్తకాలు పంపిణీ

మందమర్రిరూరల్, జూన్ 8 : ఎంఆర్‌సీ కార్యాలయంలో శనివారం పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులను మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. పుస్తకాలను సకాలంలో అందిస్తున్నామని ఎంఆర్‌సీ కార్యాలయం సిబ్బంది మధు తెలిపారు.


















నకిలీ విత్తనాలు పట్టివేత

హాజీపూర్, జూన్ 8: ముల్కల్లలో శనివారం నకిలీ పత్తివిత్తనాలను పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంజయ్ తెలిపారు. నకిలీ విత్తనాలు రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా జగిత్యాల జిల్లా కోరుట్ల నుంచి మంచిర్యాల వైపువస్తున్న బైక్‌ను తనిఖీచేయగా రెండుసంచుల్లో రూ.1.80లక్షల విలువగల 60క్వింటాళ్ల నకిలీవిత్తనాలు లభించా యన్నారు. నిందితులు రాజశేఖర్, ముచ్చర్ల సంపత్‌ను విచారించగా కోరుట్లకు చెందిన షాబుద్దీన్‌వద్ద కొనుగోలు చేశారని తెలిపారు. నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుని నిందితులను పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

మృగశిరకార్తెతో జోరుగా చేపల విక్రయాలు



మందమర్రిలో చేపలు కొంటున్న వినియోగదారులు



బెజ్జూరులో చెరువు పక్కనే చేపలను కట్ చేయించుకుని తీసుకెళ్తున్న గ్రామస్థులు

మందమర్రి టౌన్, జూన్ 8: మృగశిరకార్తెతో శనివారం చేపలు కొనేందుకు వినియోగదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చేపలమార్కెట్ కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయింది. చేపలవిక్రయదా రులు రావుల చేప కిలోరూ.200, బొమ్మెచేప రూ.600, జెల్ల కిలోరూ.200,బొచ్చెలురూ.250చొప్పునవిక్ర యించారు. పాలచెట్టుచేపల మార్కెట్లలో కొనుగోలు చేశారు.

దండేపల్లి: మృగశిర కార్తె పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా చేపలకు గిరాకీ పెరిగింది. మృగశిర కార్తె రోజున అస్తమా, ఉబ్బసం వ్యాధిగ్రస్తులు చేప మందు స్వీకరిస్తారు. దీంతో వ్యాధులు తగ్గుతాయని నమ్మకం. చెరువుల వద్ద, చేపల పంపిణీ కేంద్రం వద్ద, గ్రామాల్లో చేపలు విక్రయించారు. పలు రకాల చేపలు కిలో రూ.200 నుంచి 500 వరకు పలికింది.

చెన్నూరు: చెన్నూరు పట్టణంలో మృగశిర కార్తె సందర్భంగా చేపల మార్కెట్‌లో సందడి నెలకొంది. చేపల వ్యాపారులు ముమ్మరంగా విక్రయాలు జరిపారు. మృగశిర కార్తె రోజున చేపలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యమని ప్రజల నమ్మకం. వ్యాపారులు సాధారణ రోజుల్లో విక్రయించే ధర కంటే 50 శాతం అధిక ధరలకు విక్రయించారు.

కుమరం భీం ఆసిఫాబాద్‌లో..

బెజ్జూరు: మృగశిరకార్తె సందర్భంగా శనివారం బెజ్జూరులో చేపలకు గిరాకీపెరిగింది. మండలంలోని చెరువుల వద్ద చేపలు కొనడానికి ప్రజలు బారులు తీరారు. మృగశిరకార్తె సందర్భంగా చేపలు తినడం ఆనవాయితీ. దీంతోమండలంలోని గొల్లబాయి, బోలు చెరువు తదితరవాటిలో మత్స్యకారులు చేపలు పట్టగాగ్రామాలప్రజలుచేపలు కొనడానికి పరుగులు తీశారు. చెరువులవద్ద వివిధగ్రామాల నుంచి కొనుగోలుదారులు భారీగా రావడంతో చెరువుప్రాంతం సందడిగా కనిపించింది.

వాంకిడి: వాంకిడి మండల కేంద్రంలో శనివారం చేపల వ్యాపారం జోరుగా సాగింది. బంబార, నవేధరి, నార్లపూర్, చిక్లి, చెరువులతోపాటు అడప్రాజెక్టు, వాంకిడి పెద్దవాగు నుంచి చేపలను తీసుకువచ్చి వ్యాపారులు విక్రయించారు. ఈసందర్భంగా చేపల ధరలను వ్యాపారులు పెంచారు. కిలో చేప 250 నుంచి 300 వరకు ధర పలికింది.

ప్రారంభమైన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ

ఏసీసీ, జూన్ 8: టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. గతేడాది సెప్టెంబరులో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు, బదిలీల ప్రక్రియను తిరిగి నిర్వహించాలని శుక్రవారం ప్రభుత్వం ఇచ్చిన జీవో మేరకు డీఈవో ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులు కార్యాచరణ ప్రారంభించారు. శని, ఆదివారాల్లో పదోన్నతులకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీ జాబితాను రూపొందించనున్నారు. ఈనెల 10, 11 తేదీల్లో సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి 12న తుది జాబితా తయారుచేస్తారు. 13 నుంచి 16 వరకు వెబ్ ఆప్షన్‌ల నమోదుకు అవకాశం కల్పిస్తారు. ఎస్‌జీటీ ఖాళీల వివరాలను ఈ నెల 17న ప్రకటిస్తారు. 18 నుంచి 20 వరకు ఎస్‌జీటీల బదిలీలకు వెబ్ ఆప్షన్, 23 వరకు బదిలీలు, ప్రమోషన్‌ల ప్రక్రియను పూర్తి చేయనున్నారు

బదిలీ ఉత్తర్వులు పొందిన స్కూల్ అసిస్టెంట్‌లు

జిల్లాలో 193 మంది స్కూల్ అసిస్టెంట్‌లు శనివారం రిలీవింగ్ ఆర్డర్లు పొందారు. సెప్టెంబరులో ప్రభుత్వం బదిలీలు చేపట్టగా జిల్లాలో 193 మంది బదిలీ అయ్యారు. విద్యా సంవత్సరం మధ్యలో రిలీవ్ చేస్తే బోధనకు ఇబ్బందులు ఏర్పడుతాయని అధికారులు రిలీవ్ చేయలేదు. సబ్జెక్టుల వారీగా బయోలాజికల్ సైన్స్ 45, ఇంగ్లీష్ 17, హిందీ 22, మ్యాథమ్యాటిక్స్ 34, ఫిజికల్ సైన్స్ 6, సోషల్ స్టడీస్ 48, తెలుగు 17, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్‌లు నలుగురు ఉన్నారు. ఒకరిద్దరు మినహా మిగితా వారు పోస్టింగ్ పొందిన చోట శనివారమే జాయిన్ అయినట్లు డీఈవో యాదయ్య తెలిపారు.

గల్ఫ్ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

జన్నారం, జూన్ 8: ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అనారోగ్యాలతో, ఇతర కారణాలవల్ల మృతిచెందిన గల్ఫ్‌కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందేలా చూడాలని శనివారం ఉట్నూరు క్యాంపుకార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌కు గల్ఫ్ కార్మికులు వినతి పత్రం అందించారు. ఎందరో కార్మికులు గల్ఫ్‌కు వెళ్లి ప్రాణాలు విడిచారని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకో వాలని కోరారు. కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల సం క్షేమ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి గౌడ్, నాయకులు లచ్చన్న, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు



రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న టీడీపీ నాయకులు

మందమర్రి టౌన్, జూన్ 8: ఈనాడు దినపత్రిక యజమాని, వ్యాపారసంస్థల అధినేత రామోజీరావు మృతితీరని లోటని పెద్దపల్లి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సంజయ్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో రామోజీరావు మృతికి సంతాపం తెలిపారు. ఆయనచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాసాల సంపత్, మహిళా అధ్యక్షురాలు ఆర్‌జయ, జూపాక సంధ్య, రంగనాథ్‌రాజేష్, గోపాల్, పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: రెడ్డికాలనీలోని కమ్మ సేవా సమితి కార్యాలయంలో రామోజీరావు మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమితి గౌరవాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు మాట్లాడుతూ పత్రిక, సినిమా రంగంలో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిం చిన గొప్ప వ్యక్తి అన్నారు. వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, చెన్నకేశవులు, సుధీర్, సుబ్బారావు, పాల్గొన్నారు.

జన్నారం: ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీ రావు మృతికి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. చిలువేరి నర్సయ్య, భరత్‌కుమార్, రాజేశ్వర్, పాల్గొన్నారు.

బాధితులకు ఎల్‌వోసీ అందించిన ఎమ్మెల్యే



ఎల్‌వోసీ అందిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

ఏసీసీ, జూన్ 8 : దండేపల్లి మండలం మ్యాదరిపేటకు చెందిన మేకల సుమలత, లక్సెట్టిపేట మండలం బలరావుపేటకు చెందిన అల్లంల సత్తవ్వలు అనారోగ్యానికి గురి కాగా చికిత్స నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ)లను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు వారి కుటుంబీకులకు అందించారు. ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఎల్‌వోసీలను అందించిన అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు వైద్యసహాయం, ఎల్‌వోసీలను అందిస్తున్నామన్నారు.

ట్రస్టు ఆధ్వర్యంలో సేవలు కొనసాగుతాయి

కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో ట్రస్టు ఆధ్వర్యంలో ప్రజలకు అంబలి, మంచినీరు పంపిణీ చేశారు. 42 రోజులుగా మంచిర్యాల, నస్పూర్, లక్సెట్టిపేట పట్టణాల్లో అంబలి పంపిణీ, చలివేంద్రాల ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించామన్నారు. ఎండలు తగ్గుముఖం పట్టినందున పంపిణీ కేంద్రాలను మూసివేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, కౌన్సిలర్ మేరుగు మహేశ్వరి, నాయకులు బొలిశెట్టి కిషన్ పాల్గొన్నారు.

చేప మందు పంపిణీ



చేప మందును వేస్తున్న నిర్వాహకులు భూలక్ష్మి ప్రేమ్‌రాజ్

దండేపల్లి, జూన్ 8: మృగశిర కార్తె ప్రవేశాన్ని పురస్కరించుకొని అస్తమా, ఉబ్బసం వ్యాధిగ్రస్తులకు స్థానిక ప్రాథమికపాఠశాల ఆవరణలో శనివారం ఉచిత చేప మందు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7గంటలకు దండేపల్లికి చెందిన రంగసాయి ప్రేంరాజ్, భూలక్ష్మి దంపతులు చేప మందు పంపిణీ చేశారు. దండేపల్లి సేవసమితి సభ్యుల సమక్షంలో చిన్నారులు, వ్యాధి గస్తులకు చేప మందు వేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 5వేల మంది పైగా తరలి వచ్చారు. పలురాష్ట్రాల నుంచి అస్తమా వ్యాధిగ్రస్తులు వచ్చి చేపమందును స్వీకరించారు. ఎస్సై భూమేష్ ఆధ్వర్యంలో పోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు. ఒక్కొక్కచేపను రూ.20నుంచి 50వరకు విక్రయించారు.

బైక్ డూమ్‌లో గూడు పెట్టిన పిచ్చుక



గూడులో పిచ్చుక పిల్లలు

పెంచికలపేట, జూన్ 8: పక్షులకు, పిచ్చుకలకు అడవులు, చెట్టు చేమలే ఆవాసాలు. పట్టణీకరణ నేపథ్యంలో ఇప్పుడవి ఇళ్లను కూడా ఆవాసాలుగా చేసుకుంటున్నాయి. వాటికి ఎక్కడ భద్రంగా అనిపిస్తుందో అక్కడే గూడును ఏర్పర్చుకుంటున్నాయి. మండలంలోని ఎల్కపల్లిగ్రామానికి చెందిన దొబ్బల కల్యాణ్ అనే యువకుడి బైక్ చెడిపోవడంతో మరమ్మతుల కోసం స్థానిక మెకానిక్ గ్యారేజీలో ఉంచాడు. అయితే 45 రోజులుగా అటువైపు యువకుడు వెళ్లలేదు. దీంతో ఈ సమయంలో ఓపిచ్చుక కొన్ని రోజులుగా బైక్‌డూమ్‌లోని స్పీడో మీటర్ వెనకాలగూడును నిర్మించుకుంది. ఇదేఅనువైన ప్రదేశంగా భావించి పిచ్చుక గుడ్లు పెట్టి మూడు పిల్లలను చేసింది. ఈ పిచ్చుక పేరు ఇండియస్ రాబిస్ అని ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్వో సుధాకర్ తెలిపారు.

ఆలయాలకు మహిళలు చీరలు ధరించి రావాలి



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

కాగజ్‌నగర్, జూన్ 8: మహిళలు ఆలయాలకు వచ్చే సమయంలో తప్పకుండా చీరలు ధరించాలని మహిళ మండలి అధ్యక్షురాలు సునితాబజాజ్ అన్నారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణంలో మహేశ్వరీ మహిళసంఘం ఆధ్వర్యంలో వారు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రాజస్థాన్ భవన్ నుంచి హనుమాన్ ఆలయం వరకు సాగింది. ఈ సందర్భంగా మహిళ మండలి అధ్యక్షురాలు సునితాబజాజ్ మాట్లాడుతూ సనాతధర్మాన్ని అమలు పర్చాలన్నారు. ఇలా చేయటం వల్ల భావితరాల వారికి మార్గదర్శనం అవుతుందన్నారు. కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

తుంగెడలో ఎక్సైజ్ దాడులు



బెల్లం పానకం ధ్వంసం చేస్తున్న పోలీసులు

రెబ్బెన, జూన్ 8: మండలంలోని తుంగెడ, ధర్మారం గ్రామంలో శనివారం ఎక్సైజ్‌ఎస్సై దీపక్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా 400లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై రమేష్, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ సురేష్, కమలాకర్, మమత, రజిత పాల్గొన్నారు.

వాగులో పడి వృద్ధుడి మృతి

కెరమెరి, జూన్ 8: కెరమెరి మండలంలోని దేవాపూర్ గ్రామం కొలాంగూడకు చెందిన కొడప జాదు(65) శనివారం ప్రమాదావశాత్తు వాగులో పడి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జాదు రోజు మాదిరిగానే స్నానం చేయడానికి గ్రామసమీపంలోని తుమ్మగూడ వాగులోకి వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందాడు. మృతుడు కుమారుడు అయ్యు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సింగరేణి ఏరియా ఆసుపత్రి ఎదుట ధర్నా

బెల్లంపల్లి, జూన్ 8: పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు శనివారం ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నోఏండ్ల చరిత్ర కలిగిన ఆసుపత్రిని కుదించేందుకు యాజమాన్యంకుట్రలు చేస్తోందన్నారు. కార్మికులకు మెరుగైన వైద్యసేవలందించాలని, డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బియ్యాల వెంకటస్వామి, చిప్ప నర్సయ్య, దాగం మల్లేష్, శ్రీధర్, ఆడెపురాజమొగిలి పాల్గొన్నారు.

చెట్టును తొలగించరూ..

దహెగాం, జూన్ 8: మండలంలోని ఖర్జీ గ్రామ సమీపంలో ప్లాంటేషన్‌వద్ద ఆదివారంరాత్రి ఈదురు గాలుల బీభత్సానికి చెట్టు విరిగి రోడ్డుపై పడింది. వారం రోజులు గడిచినా అధికారులు స్పందించకపోవడంతో వాహన చోదకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి గుండా మంచిర్యాల డిపో బస్సుతోపాటు పలు ఇతర వాహనాలు నిత్యం రాకపోకలు చేస్తుంటాయి. అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై పడి ఉన్న చెట్టు

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



నాగేష్ (ఫైల్)

కన్నెపల్లి, జూన్ 8: జజ్జరవెల్లి గ్రామానికి చెందిన వడుగూరి నాగేష్(30)శనివారం ఇంట్లోఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగేష్ అదే గ్రామానికి చెందిన విజయను ఆరు సంవత్సరాల క్రితం ప్రేమవివాహం చేసుకున్నాడు. ఇటీవల ఇద్దరి మధ్య గొడవలు జరగగా భార్య పుట్టింటికి వెళ్లింది. భార్య ఇక రాదనే మనస్తాపంతో ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికేమృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు.మృతుడి తండ్రి రఘురాం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక లారీ పట్టివేత

జైపూర్, జూన్ 8: మండలంలోని వేలాలనుంచి అనుమతులులేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుకలారీని శనివారంపట్టుకున్నామని ఎస్ఐశ్రీధర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వేలాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇసుకరీచ్ నుంచి అనుమతులు లేకుండా లారీలోఇసుక తరలిస్తున్నారనే సమాచారంమేరకు లారీని పట్టుకున్నామన్నారు. లారీని సీజ్‌చేసినట్లు తెలిపారు. అక్రమఇసుక తరలింపులో వేలాల గ్రామానికి చెందిన అధికారపార్టీ నాయకుని హస్తంఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

SUPER HIT నేడే చూడండి



HINDI 2D VERSION

కుమార్ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30

ఎం.పి మాల్ - కాచిగూడ 2.15,8.10	మంత్రామాల్ - అత్తాపూర్ 2.35,8.05
నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.00pm	సుధా - శాలిబండ 2.50,8.30,11.05

TELUGU 2D VERSION

జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00,5.20	ఎంజెలర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.55,7.45
ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 8.00pm	సినిమాస్ - బాలానగర్ 10.40,4.30
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 5.30pm	సినిమాస్ - చందానగర్ 10.40,4.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.55,4.50,7.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,10.15
ఏషియన్ సినీప్లెక్స్ - ఆర్.సి.పురం 10.40,1.45,4.30,7.25	మూవీటైమ్ - అమీర్‌పేట 11.30,5.00,10.15
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,10.20	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15pm
ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm	కె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,4.50,10.20


SONY PICTURES RELEASE THRU NVR CINEMA - 9966963111

SUPER HIT నేడే చూడండి



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.50pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.25pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.55am
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30am	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 7.10pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.10am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.20am	ఎంజెలర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.10am	సినిమాస్ - బాలానగర్ 11.00am
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00pm	సినిమాస్ - చందానగర్ 11.00am
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.35pm	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 10.20am
నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm
ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.35pm	

GLOBAL CINEMAS RELEASE



విజయవంతమైన 2వ వారం



దేవి 70-ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC శ్రీలక్ష్మీ/ఐశ్వర్య - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	శ్రీప్రియ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

2.30,6.30	11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎసి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30	70 - 11.00,2.00,6.00,9.00	70 ఎ/సి - 2.00,9.00	70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30,3.30,8.30,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 11.05,4.50,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.45,4.50,7.25	రాఘవేంద్ర - మల్కాజిగిరి 2.10pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.45,1.40,4.40,7.20,10.30	ఎస్‌ఎల్ఎన్ - మల్లాపూర్ 1.10,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.35,7.25,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,7.15,10.45
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.20,7.45	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.30,7.40,10.40	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.45,7.30,10.15	మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,7.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,7.30,10.35	ఎం.పి మాల్ - కాచిగూడ 1.30,4.50,7.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.40,7.30,10.25	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,4.30,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.05pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.20,7.30,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.30,7.30,10.25	- సికింద్రాబాద్ 2.00,10.20
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,4.45,7.40	నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.45,7.30,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 1.40,10.25	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30,10.30
గలేరియా - పంజాగుట్ట 10.45,1.50,7.25,10.45	ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.35,7.30,10.40	- 1.30,7.30	- దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.45,10.50	మంత్రామాల్ - కూకట్‌పల్లి 11.00,7.45	ఎంజెలర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.20,7.20,10.20	- 11.30,6.30
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.20,7.25,10.30	సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 11.00,7.40	- దిల్‌సుఖ్‌నగర్ 2.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 11.15,2.15,5.15,8.15,11.15
పివిఆర్ - ముసారాంబాగ్ 2.05,7.45,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.45,4.50,7.45	సినిమాస్ - బాలానగర్ 2.00,8.00	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30,4.30,10.30
ప్రిజమ్ మాల్ - గచ్చిబౌలి 1.30,10.30	సుధా - శాలిబండ 5.30,11.15	సినిమాస్ - చందానగర్ 2.00,8.00	- నల్లగొండ 1.20,4.55,7.15
		- మియాపూర్ 2.10pm	



MUKTA A2	RAMAKRISHNA GLITTERATI, 11:30 a.m., 2:30, 6:00, 9:15 p.m.
ASIAN	MUKTA A2 SENSATION CINEMAS (Fully Renovated) KHAIRATABAD, 6:30, 9:30 p.m. | MCUBE MALL ATTAPUR, 10:55 a.m. 1:45, 7:40, 10:35 p.m. | CINEPLANET KOMPALLY, 7:30, 10:30 p.m.
AMB	AMB CINEMAS GACHHIBOWLI, 10:45, 1:50, 7:45, 10:25 p.m.
	PRASADS MULTIPLEX NTR GARDENS, 11:00, 1:15, 10:45 p.m.
PVR INOX	CYBERABAD INORBIT MALL - MADHAPUR, 11:00 a.m., 5:35, 10:45 p.m. | SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 11:20 a.m., 4:40, 7:55, 10:40 p.m. | NEXT GALLERIA MALL - PANJAGUTTA, 10:55 a.m., 1:30, 7:35, 10:20 p.m. | IRRAM MANZIL, 10:35 a.m., 5:30, 8:00, 11:00 p.m. | MUSARAMBAGH, 10:35 a.m., 2:15, 8:00, 10:45 p.m. | ATRIUM MALL - GACHIBOWLI, 11:00 a.m., 1:45, 7:55 p.m. | GVK ONE - BANJARA HILLS, 11:15 a.m., 8:00, 10:50 p.m. | MP MALL - KACHIGUDA, 11:00 a.m., 7:50, 10:40 p.m. | SATTA NECKLACE MALL - KAVADIGUDA, 11:10 a.m., 8:00, 10:50 p.m. |
Cinépolis	LULU MALL - KUKATPALLY, 2:25, 8:15, 11:10 p.m. | MANTRA MALL - ATTAPUR, 11:00, 1:55, 8:10, 11:05 p.m. | CCPL - MALKAJGIRI, 11:00, 2:00, 5:00, 10:55 p.m. | SUDHA - SHALIBANDA, 11:00, 1:55, 8:00, 10:55 p.m. | DSL VIRTUE MALL - UPPAL, 11:00, 5:35, 7:50, 10:45 p.m.
MOVIE TIME	GACHHIBOWLI, 10:00 a.m., 3:30, 6:00, 10:45 p.m.
INDRA	VENKATARAMANA COMPLEX KACHIGUDA, 11:15, 9:15 p.m.
TIVOLI	SECUNDERABAD, 2:30, 4:30, 10:30.
MOVIE MAX	AMR MALL - MOULALI, 10:30, 1:30, 4:30, 7:30, 10:30.
	AAA CINEMAS AMEERPET, 11:00 a.m., 4:15, 10:10 p.m.
	METRO THEATRE BAHADURPURA, 11:30 a.m., 2:30, 6:00, 9:15 p.m.



వేగంగా కొనసాగుతున్న ఆస్పత్రి భవన నిర్మాణం



నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల భవనం

- 350 పడకల ఏర్పాటుకు ప్రణాళిక
- రూ.93.93 కోట్ల అంచనా వ్యయం
- రూ. 210 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణం
- 45 శాతం మేర పూర్తయిన పనులు
- మార్చి 2026 నాటికి భవనాల నిర్మాణ లక్ష్యం

మంచిర్యాల, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు మంజూరైన వైద్య కళాశాల, దాని అనుబంధ ఆస్పత్రి శాశ్వత భవనాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మంచిర్యాల జిల్లాగా ఏర్పడ్డ తరువాత మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా జిల్లాకు వైద్య కళాశాల, దానికి అనుబంధంగా 350 పడకల ఆస్పత్రి కూడా మంజూరయ్యాయి. కళాశాలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు జారీ చేయడంతో కళాశాలలో చదివే విద్యార్థులకు వేర్వేరుగా అద్దె భవనాల్లో హాస్టల్ వసతి కల్పించారు.

ప్రారంభమైన ఆస్పత్రి భవన నిర్మాణం

వైద్య కళాశాలకు అనుబంధంగా మంజూరైన 350 పడకల సామర్థ్యం కలిగిన ఆస్పత్రి శాశ్వత భవన నిర్మాణానికి కాలేజ్ రోడ్డులోని బీట్ మార్కెట్ ఆవరణలో స్థలం కేటాయించారు. రూ.93 కోట్ల 93 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. మూడంతస్తులతో కూడిన ఆస్పత్రి భవన నిర్మాణంలో భాగంగా పనులు పిల్లర్ల దశకు చేరుకోగా, దాదాపు 20 శాతం మేర పనులు పూర్తయ్యాయి. స్థలం కేటాయింపు, అందులోని ఇతర కట్టడాలు తొలగించడంలో జాప్యం కారణంగా ఆస్పత్రి భవన నిర్మాణ పనులు అలస్యంగా ప్రారంభమయ్యాయి. ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే వైద్య సేవలు మెరుగుపడనున్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 200 పడకలతో రోగులకు చికిత్స అందు తుండగా, అరకొర సౌకర్యాల నడుమ కొంత ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. నూతన భవన నిర్మాణం పూర్తయితే అధునాతన సౌకర్యాలతోపాటు ప్రొఫెసర్లయిన వైద్య నిపుణులతో అత్యున్నత చికిత్సలు అందే అవకాశాలు ఉన్నాయి.

వేగం పుంజుకున్న వైద్య కళాశాల పనులు...

జిల్లాకు మంజూరైన వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు కూడా వేగం పుంజుకున్నాయి. వైద్య కళాశాలకు శాశ్వత భవ న నిర్మాణ కోసం అవసరమైన స్థలాన్ని హాజీపూర్ మండలం గుడిపేట సమీపంలో కేటాయించారు. వైద్య కళాశాలతోపాటు ఆస్పత్రి భవన నిర్మాణ పనులకు 2024 ఆగస్టులో అగ్రిమెంట్ పూర్తికాగా 2026 మార్చి 30 వరకు పనులు పూర్తి కావాల్సి ఉంది. వైద్య కళాశాల భవనా నికి రూ.216 కోట్ల అంచనా వ్యయంతో డాస్ ఇంజనీరింగ్ కంపెనీకి నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. వైద్య కళాశాల నిర్మాణ పనులను నాలుగు విభాగాలుగా చేపడుతున్నారు. ఇందులో భాగంగా బాయ్స్ హాస్టల్‌ను జి+6తో నిర్మిస్తుండగా, గర్ల్స్ హాస్టల్‌ను జి+7, కళాశాల భవ నం జి+3, ప్రిన్సిపాల్ క్వార్టర్‌తో పాటు గెస్ట్ హౌజ్‌ను జి+2లో నిర్మిస్తు న్నారు. ఈ పనులు ప్రస్తుతం 45 శాతం మేర పూర్తికాగా, గడువులోపు లక్ష్యం చేరేలా పనులను వేగవంతం చేశారు.

స్థలం కేటాయింపులో జాప్యం

వైద్య కళాశాల ప్రారంభమైనప్పటికీ అనువైన స్థలం కేటాయింపులో అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు తీవ్ర జాప్యం చేశారు. భవన నిర్మాణానికి మొదట జిల్లా కేంద్రంలోని సాయికుంటలో స్థలాన్ని కేటాయిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే వర్షాకాలంలో స్థలం నీట మునగడంతో ఆ నిర్ణయాన్ని మార్చి మరోచోట పరిశీలన జరిపారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో మరో స్థలం పరిశీలన జరిపినప్పటికీ అది అనువైనది కాకపోవడంతో వదిలివేశారు. ఇలా పలు చోట్ల స్థల పరిశీలనకే దాదాపు సంవత్సర కాలం తీసుకున్నారు. చివరకు గుడిపేటలో స్థలం ఖరారుకాగా పనులు ప్రారంభించడంలో ఆలస్యం అయింది. దీంతో భవన నిర్మాణంలో జాప్యం జరుగగా, తాత్కాలిక భవనంలో, అరకొర వసతుల మధ్య విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కళాశాల శాశ్వత భవన నిర్మాణం పూర్తయితే అన్ని హంగులతో కూడిన సౌకర్యాలు కలిగే అవకాశాలు ఉన్నాయి.

ఇరుకు రోడ్డుతోనే ఇబ్బందులు

కాలేజి రోడ్డులో 350 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు జరుగుతుండగా, ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తు తం నిర్మితమవుతున్న ఆస్పతి భవనానికి వెళ్లాలంటే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద నుంచి కాలేజ్ రోడ్డులో ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే ఇరుకైన రోడ్డు కావడం, వాహనాల రద్దీ ఉండటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి ప్రారంభమైతే వాహనాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. రోగులు, వారి బంధువుల రాకతో ట్రాఫిక్ పెరగనుంది. పైగా ఓవర్ బ్రిడ్జి కింద నుంచి వాహనాల రాక పోకలకు తరుచుగా అంతరాయం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఆస్పత్రి భవన నిర్మాణ స్థలం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ విశాలమైన రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

మెడికల్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

హాజీపూర్, జూన్ 8: మండలంలోని గుడిపేటలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పేర్కొన్నారు. శనివారం గుడిపేటలోని మెడికల్ కళాశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికల్ కళాశాల భవనం త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పరిశీలించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.



మెడికల్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తేవాలి



క్రీడాకారుడికి మెమెంటో అందిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

ఏసీసీ, జూన్ 8: బ్యాడ్మింటన్ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తేవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గ్రీన్‌సిటీ మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలను అదనపు కలెక్టర్ రాహుల్‌తో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్రీడాకారుల ను ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చిన 8 మంది క్రీడాకారులకు మెమెంటోలు అందించారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్, చీఫ్ అడ్వైజర్ గాజుల ముకేష్‌గౌడ్, ట్రెజరర్ సత్యపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రమేష్‌రెడ్డి, మధు, కోచ్ నరేందర్ పాల్గొన్నారు.

సీఎంతో ముఖాముఖికి విద్యార్థుల ఎంపిక



యశస్విని చరణ్ తేజ

చెన్నూరు, జూన్ 8: పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన చెన్నూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని తుమ్మ యశస్విని వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ మూర్తి తెలిపారు. ఈనెల 10న హరిహర కళాభవన్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి అధికారులు విద్యార్థులను, తల్లిదండ్రులను సన్మానించి పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు.

నస్పూర్: తీగల్‌పహాడ్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థి సిలువేరు చరణ్‌తేజ పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించి మేధా ట్రస్టు ద్వారా ఉన్నత చదువులకు ఎంపికయ్యాడు. శనివారం హైదరాబాద్ శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలో చరణ్ చేరాడు. మేధాట్రస్టు ద్వారా ఇంటర్మీడియట్ అనంతరం ఇంజనీరింగ్ విద్య ఉచితంగా అందుతుంది. ఈ నెల 10న హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా చరణ్ ప్రతిభా పురస్కారాన్ని అందుకుంటాడని డీఈవో తెలిపారు. విద్యార్థిని డీఈవో యాదయ్య, ప్రధానోపాధ్యాయుడు రామన్న అభినందించారు.

రజక వృత్తిదారులకు ఆర్థిక సహాయం అందించాలి



మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి

ఏసీసీ, జూన్ 8: రజక వృత్తిదారులకు ప్రభుత్వం రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రతీ రజకునికి రూ.10 లక్షల సహాయం అందించాలన్నారు. ప్రతీ జిల్లాలో దోబీఘాట్‌లను నిర్మించాలని కోరారు. ఉచిత విద్యుత్ పథకాన్ని ఎల్‌టీ 4లో చేర్చాలని, ప్రమాదానికి గురై మృతి చెందిన రజకులకు రూ.5 లక్షల బీమా అందించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రజకులకు వర్తింపజేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి రాములు, సభ్యులు చందు, భాగ్య, రాములు పాల్గొన్నారు.

ఆకెనపల్లిలో బడిబాట

బెల్లంపల్లి, జూన్ 8: ఆకెనపల్లిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సాధు లింగయ్య ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి బడీడు పిల్లల వివరాలను సేకరించారు. ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలు, విద్య గురించి తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు జ్యోతి, అపర్ణ, అంగన్‌వాడీ టీచర్ పద్మ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



లోక్‌అదాలత్‌లో అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి

ఏసీసీ, జూన్ 8: లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని జిల్లా ప్రధాన, సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు అన్నారు. శనివారం జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన లోక్ అదాలత్‌ను ప్రారంభించి మాట్లాడారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి అన్నారు. జిల్లాలోని మంచిర్యాల, లక్సెట్టిపేట, చెన్నూరు, బెల్లంపల్లి కోర్టుల్లో లోక్‌అదాలత్ నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 4462 కేసులతోపాటు 46 బ్యాంకు కేసుల్లో రాజీ కుదరగా రూ.86,43,245లు సెటిల్‌మెంట్ జరిగిందన్నారు. వీటితోపాటు సైబర్ క్రైంకు సంబంధించి 11 కేసుల్లో రూ.1.30 లక్షల సెటిల్‌మెంట్ జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సంపత్, జుడిషియల్ మెజిస్ట్రేట్ నిరోషా, బ్యాంకు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి పర్వతపు రవి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో చెత్తాచెదారం తొలగింపు

నస్పూర్, జూన్ 8: వర్షాకాలం దృష్ట్యా మున్సిపాలిటీలోని మోరీల వద్ద పేరుకుపోయిన చెత్త చెదారం, పిచ్చి మొక్కలను తొలగింపు పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ పరిశీలించారు. 19వ వార్డులో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా చెత్త చెదారంను ఎక్స్‌కావేటర్‌తో తొలగించే పనులు మొదలుపెట్టారు. వర్షపు నీరు నిలువకుండా పనులు చేయాలని సిబ్బందికి సూచించారు. అన్ని వార్డుల్లో పనులు త్వరగా చేపట్టాలని కమిషనర్ సతీష్ కోరారు. కౌన్సిలర్ రేగుంట చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్ 1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- ఉదయం 9 నుంచి 10 గంటల వరకు అనుమతి
- నిమిషం ఆలస్యమైనా నోఎంట్రీ
- జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 8: జిల్లాలో ఆదివారం జరగనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 10 గంటలలోపు పరీక్ష కేంద్రంలో ఉండాలని కలెక్టర్ బదావత్ సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుందని, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని, నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదన్నారు. హాల్‌టికెట్‌లపై అభ్యర్థులు పాటించాల్సిన నియమాలు ఉంటాయని వాటిని చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలో 9.30 గంటలకు బయోమెట్రిక్ ప్రారంభిస్తారన్నారు. చేతులకు మెహందీ, టూటూలు ఉండరాదన్నారు. జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9,384 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తికి హెల్ప్ లైన్ నెంబర్ 08736-250500 ఏర్పాటు చేశామన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు

ఏసీసీ: గ్రూప్ 1 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచ్‌లకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల తర్వాత నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాల్లో గుమిగూడవద్దన్నారు. జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలన్నారు.అభ్యర్థులు మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చట్ట రీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రూప్ 1 ప్రిలిమనరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల రీజినల్ కో ఆర్డినేటర్, మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి ఉండదన్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు ఆధార్, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లలో ఏదో ఒకటి తీసుకురావాలన్నారు. అభ్యర్థులు కాళ్లకు చెప్పులు మాత్రమే ధరించాలన్నారు.

విజేత సూపర్ మార్కెట్ ప్రారంభం



విజేత సూపర్‌మార్కెట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే

ఏసీసీ, జూన్ 8: జిల్లా కేంద్రంలో విజేత సూపర్ మార్కెట్‌ను శనివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సూపర్ మార్కెట్‌లోని సరుకులను పరిశీలించి ధరలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన సరుకులకు విజేత సూపర్ మార్కెట్ చిరునామాగా నిలుస్తుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక బ్రాంచీలను ఏర్పాటు చేసి వినియోగదారులకు అందుబాటు ధరల్లో అన్ని రకాల సరుకులను అందిస్తుందన్నారు. మంచిర్యాలలో అతిపెద్ద విజేత సూపర్ మార్కెట్ అందుబాటులోకి వచ్చిందన్నారు.

ప్రామాణికమైన సరుకులతోపాటు బ్రాండెడ్ కంపెనీలకు చెందిన నిత్యం ఉపయో గించే అన్ని రకాల వస్తువులు విజేత సూపర్ మార్కెట్‌లో లభిస్తాయన్నారు. మంచిర్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గుండ సుధాకర్, డాక్టర్ విష్ణువర్ధన్‌రావు, సూపర్ మార్కెట్ యాజమాన్యం, ప్రజలు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్తు చేపట్టాలి



మాట్లాడుతున్న ఏసీపీ రవికుమార్

మందమర్రిటౌన్, జూన్ 8: గ్రూప్1 పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. శనివారం మందమర్రి పోలీస్‌స్టేషన్ ఆవరణలో సర్కిల్ పరిధిలోని ఐదు పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్‌లు అనుమతించకూడదన్నారు. 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గుమిగూడకుండా చూడాలన్నారు. సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే పేరు, ప్రతిష్ఠలు

తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

నెన్నెల, జూన్ 8: విద్యతోనే పేరు, ప్రతిష్ఠలు వెన్నంటి వస్తాయని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ప్రతి ఒక్క రూ తమ పిల్లలను బడిలో చేర్పించి ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ఆయన తన స్వగ్రామం జోగాపూర్‌కు శనివారం వచ్చారు. బడిబాటలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉంటాయని, భోజనంతోపాటు ఉచితంగానే పుస్తకాలు, నోటుబుక్కులు, యునిఫాంలు అందజేస్తున్నారన్నారు. ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు నేర్పుతారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మామిడి తోటలు, పంట పొలాలను పరిశీలించారు. కోదండరాంను మండల కాంగ్రెస్ నాయకులు హరీష్‌గౌడ్, తోట శ్రీనివాస్‌లు సన్మానించారు. మండల సమస్యలు, అభివృద్ధిపై చర్చించారు.



జోగాపూర్‌లో ఉపాధ్యాయులు, పిల్లలతో కోదండరాం

మందమర్రిటౌన్: పట్టణంలోని ఒకటవ జోన్‌కు చెందిన వికాస సమితి రాష్ట్ర నాయకుడు రవీందర్ తల్లి ఈశ్వరమ్మ ఇటీవల మృతిచెందగా ప్రొఫెసర్ కోదండరాం రవీందర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల జ్ఞాపకాలతో రచించిన సముద్రమంతా పుస్తకాన్ని కోదండరాంకు అందజేశారు. మామిడి గట్టు శ్యాంసుందర్, జనార్దన్ పాల్గొన్నారు.

తిరుమలను దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

మందమర్రి టౌన్, జూన్ 8: తిరుమల వేంకటేశ్వర స్వామిని ఎంపీ గడ్డం వంశీవివేక్, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిలు కుటుంబ సభ్యులతో శనివారం స్వామిని దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం వారు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. స్వామి ఆశీస్సులతో రెండు రాష్ట్రాలు ప్రగతిలో ముందుండా లన్నారు.



కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే వివేక్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

AYURVEDA

★ ధనవంతి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స నుంచి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. తక్షణమే కాల్ చేయండి. 7411665060

AJH-002398

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు: నం. 1) M/s. లక్ష్మీ నారాయణ కాటన్ ట్రేడర్స్, 4-2-288, ఓల్డ్ బస్టాండ్, ఆదిలాబాద్-504001, నం.2) శ్రీ మేకల సత్యనారాయణ, తండ్రి మల్లేష్ మేకల, 1-11, టంటోలి, ఆదిలాబాద్-504001 మరియు శ్రీ మేకల సత్యనారాయణ, తండ్రి మల్లేష్ మేకల, డి.నం. 9-213/1, ఎల్.ఐ.జి పోరూమ్ వెనుకవైపు, టీచర్స్ కాలనీ, దస్నాపూర్, జి.పి. మావల, ఆదిలాబాద్ -504001. నం. 3) శ్రీమతి మేకల కృష్ణవేణి, భర్త మేకల సత్యనారాయణ, 1-11, టంటోలి, ఆదిలాబాద్- 504001 వారి నుండి 05-06-2024 నాటికి రూ. 1,15,09,453/- (రూపాయలు ఒక కోటి పదిహేను లక్షల తొమ్మిది వేల నాలుగు వందల యాభై మూడు మాత్రమే) మరియు బ్యాంక్‌చే 06-06-2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత- బహిరంగ వేలంలో విక్రయించబడును.

గమనిక: ROI 12.5% వంతున రూ.3,88,800/-ల మొత్తం సదుపాయం కొరకు హామీదారులుగా ఉన్న మీలోని నం.2 మరియు సహ-బాధ్యతాదారులుగా ఉన్న మీలోని నం.2 మరియు 3 కొరకు యజమానిగా ఉన్న మీలోని నం.2 చే ప్రాతినిధ్యం వహించబడుచున్న నం.1 అయిన మీ అభ్యర్థన మేరకు ఆర్థిక సహాయాన్ని (FITL-ADHOC 501912090014856) తేది: 01.09.2020న మా 341-ఆదిలాబాద్ శాఖ పొడిగించిందని గమనించగలరు. సదరు ఖాతా 29.12.2020న NPA గా వర్గీకరించబడింది మరియు 05.06.2024 నాటికి మిగులు బకాయి రూ.6,46,492/- (రూపాయలు ఆరు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందల తొంభై రెండు మాత్రమే) మరియు వసూలు తేదీ వరకు 06.06.2024 నుండి చార్జ్ చేయబడు నెలవారీ వాయిదాలతో 2.00 శాతం అపరాధ వడ్డీ మరియు తదుపరి వడ్డీ బకాయి ఉంది.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తి
(శ్రీ మేకల సత్యనారాయణ, తండ్రి మల్లేష్ మేకల కు చెందిన ఆస్తి)

ఆదిలాబాద్, జి.పి. మావల, దస్నాపూర్, టీచర్స్ కాలనీ, ఎల్.ఐ.జి పోరూమ్ వెనుకవైపున గల సర్వే నం. 37/1ఎ లోని ప్లాట్ నం.58పై 1,260 చ.అడుగుల విస్తీర్ణం, G.P.D నం.9-2 13/1 గల మూడు అంతస్తుల RCC నివాస భవనం మొత్తం. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్, పశ్చిమం: ప్లాట్ నం.59, ఉత్తరం: సర్వే నం. 12/1, దక్షిణం: ప్లాట్ నం. 61.

రిజర్వు ధర: రూ. 36,00,000/-
(రూపాయలు ముప్పై ఆరు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది:	ప్రదేశం
01-07-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదిలాబాద్ శాఖ, 4-3-75/2, హమీద్‌పురా, నేతాజీ చౌక్ సమీపాన, ఆదిలాబాద్-504001, టెలిఫోన్ నం. 08732-233905, సెల్ నం. 9391729543

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదిలాబాద్ శాఖ, 4-3-75/2, హమీద్‌పురా, నేతాజీ చౌక్ సమీపాన, ఆదిలాబాద్-504001 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత- వేలం అమ్మకం తేదీన మ. 12.00 గం.లకు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08732-233905, సెల్ నం. 9391729543లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ. 01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది: 07-06-2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287,
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com